## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 258 | శుక్రవారం, ఏప్రిల్ 18, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# ఫ్యూచర్ సిటీలో 'మరుబెని' పార్కు

**తయారీ ప్లాంట్ల ఏర్పాటుకు అనువుగా అధునాతన పారిశ్రామిక పార్కు అభివృద్ధి**

**రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడికి జపాన్ సంస్థ సంసిద్ధత**

**సీఎం రేవంత్ బృందం జపాన్ పర్యటనలో కీలక ఒప్పందం**

**30 వేలకు పైగా ఉద్యోగాలు లభిస్తాయన్న ముఖ్యమంత్రి**

**జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీతోనూ సీఎం చర్చలు**



హైదరాబాద్: హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేయనున్న మొట్టమొదటి నెక్ట్స్ జెన్ ఇండ్రస్టియల్ పార్కులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 30 వేలకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చే వారికి తమ ప్రభుత్వం తరఫున మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో అక్కడి వ్యాపార దిగ్గజ సంస్థ 'మరుబెని'ప్రతినిధులు గురువారం టోక్యోలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అధునాతన వసతులతో కూడిన (నెక్ట్స్ జెన్) పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసేందుకు 'మరుబెని'సంసిద్ధత వ్యక్తం చేసింది. 600 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్కును దశల వారీగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో కీలక పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకుంది. పార్కు ఏర్పాటుకు సంబంధించిన 'లెటర్ ఆఫ్ ఇంటెంట్'పై సీఎం రేవంత్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, 'మరుబెని'ప్రతినిధులు సంతకాలు చేశారు. రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో సంస్థ ఈ ప్రాజెక్టును చేపడుతుంది.

**తయారీ రంగంలో విదేశీ పెట్టుబడులకు చాన్స్**

జపాన్‌కు చెందిన కంపెనీలతో పాటు ఇతర బహు ళ జాతి కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు వీలుగా అభివృద్ధి చేసే ఈ పార్కు రూ.5 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై


(మిగతా 2వ పేజీలో)




## కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపికైన రామ్మోహన్ నాయుడు


కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపిన చంద్రబాబు

రామ్మోహన్ కృషి, నాయకత్వ పటిమకు లభించిన గుర్తింపు అని ప్రశంస

తెలుగువారికి, దేశానికి గర్వకారణమని వెల్లడి

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (%ఔజుఖీ%) 'యంగ్ గ్లోబల్ లీడర్' (%+వా%)-2025 గా ఎంపికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల చంద్రబాబు స్పందిస్తూ, ఇది రామ్మోహన్ నాయుడి అంకితభావం, కృషి, దార్శనికతకు లభించిన సరైన గౌరవమని కొనియాడారు. "యువ వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు ప్రపంచ వేదికపై 'యంగ్ గ్లోబల్ లీడర్'గా గుర్తింపు పొందడం తెలుగువారందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. రామ్మోహన్ నాయుడి నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధత యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు. ఈ గుర్తింపుతో రామ్మోహన్ నాయుడు దేశానికి, రాష్ట్రానికి మరింత సేవ చేసేందుకు ఉత్తేజితుడవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు ఆకాంక్షించారు.





## ఇద్దరు కొడుకుల గొంతుకోసి చంపి.. తల్లి ఆత్మహత్య

**గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో ఘటన**

**తేజస్విని మానసిక పరిస్థితి సరిగ్గా లేదంటున్న స్థానికులు**

**కొడుకుల కంటి సమస్యలను తట్టుకోలేక చంపానంటూ లేఖ**

జీడిమెట్ల: కడుపున పుట్టిన ఇద్దరు కొడుకుల గొంతుకోసి చంపింది ఓ తల్లి. ఆపై తను కూడా అపార్ట్‌మెంట్‌లోని 5వ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాజులరామారంలోని బాలాజీ లేఅవుట్‌లో చోటు చేసుకుంది. బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పరిధిలోని


(మిగతా 2వ పేజీలో)


## పుప్పాలగూడలో ఐటీ నాలెడ్జ్ హబ్

450 ఎకరాల్లో ఏర్పాటుకు సత్వర చర్యలు

గతంలో ప్రజాప్రతినిధులు, ఐఏఎస్‌లకు ఇచ్చిన 200 ఎకరాలు

పారిశ్రామికాభివృద్ధి సంస్థకు చెందిన మరో 250 ఎకరాలు గుర్తింపు

ఈ 450 ఎకరాల్లో మొదటి దశ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు

అధికారులను ఆదేశించిన భట్టి, శ్రీధర్‌బాబు, పొంగులేటి



హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని పుప్పాలగూడలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. మొదటి దశ కింద 450 ఎకరాల్లో ఏర్పాటుకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గతంలో ప్రభుత్వం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్, రెవెన్యూ అధికారులకు, స్పెషల్ పోలీసు మ్యూచువల్ కో ఆపరేటివ్ సొసైటీకి కేటాయించిన 200 ఎకరాలతో పాటు, పారిశ్రామికాభివృద్ధి సంస్థకు చెందిన మరో 250 ఎకరాల స్థలంలో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమలు, రెవెన్యూ శాఖల కీలక అధికారులతో మంత్రులు సమావేశమయ్యారు. పుప్పాలగూడలో భూముల లభ్యతపై అధికారులు వివరించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్,


(మిగతా 2వ పేజీలో)




## దిక్కుమాలిన సర్కారును పడగొట్టం

ఐదేళ్ల తర్వాత ప్రజలే తన్ని తరిమేస్తారు..

రోడ్డు మీదకు వచ్చి నిలదీస్తారు: కేటీఆర్

ఆత్మాభిమానం లేని సీఎం..

విమర్శలు వచ్చినా దులుపుకుంటున్నాడు

కంచ గచ్చిబౌలి భూములపై మోదీ స్పందించి విచారణకు ఆదేశించాలి

హైదరాబాద్: 'రాష్ట్రంలో దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము పడగొట్టడం ఎందుకు.. ఐదేళ్ల తర్వాత ప్రజలే తన్ని తరిమేస్తారు. మా పార్టీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యం. ఈ ప్రభుత్వ పనితీరు బాగా లేదంటూ ప్రజలు ఆక్రోశిస్తున్నారు. ఈ సర్కారును ఎత్తి పడేయమని మమ్మల్ని


(మిగతా 2వ పేజీలో)

# ఫ్యూచర్ సిటీలో 'మరుబెని' పార్కు



ఈ పార్కు దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుంది. తెలంగాణ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి దూరదృష్టితో వ్యవహరిస్తున్నారని 'మరుబెని'బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అధికారి దై సకాకురా అభినందించారు.

**65 దేశాల్లో 'మరుబెని'కార్యకలాపాలు**

మరుబెని కంపెనీ 65 దేశాల్లో 410 కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ఈ సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా 50 వేలకు పైగా ఉద్యోగులున్నారు.

**సోనీ కార్యాలయాన్ని సందర్శించిన సీఎం**

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం ఎలక్ట్రానిక్ దిగ్గజ సంస్థ 'సోనీ'ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాల గురించి వీరికి కంపెనీ ప్రతినిధులు వివరించారు. సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ 'క్రంచైరోల్'పై ప్రతినిధులతో జరిగిన చర్చల్లో.. యానిమేషన్, వీఎఫ్ఐ, గేమింగ్ రంగాలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ ప్రతినిధి బృందం వివరించింది. ఎండ్ టు ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయాలనే తన ఆలోచనలను 'క్రంచైరోల్'ప్రతినిధులతో ముఖ్యమంత్రి పంచుకున్నారు.

**మెట్రో సహా అభివృద్ధి పనులకు నిధులపై 'జైకా'తో చర్చలు**

జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ఉన్నత స్థాయి యాజమాన్య బృందంతో కూడా ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధుల సమీకరణపై చర్చించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం అనగా రూ.11,693 కోట్లు రుణంగా ఇవ్వాలని కోరారు. ప్రపంచ పెట్టుబడుల గమ్య స్థానంగా, అత్యంత ఆకర్షణీయమైన నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ప్రస్తావించారు. ప్రపంచ స్థాయి నగరాలైన న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని అభివృద్ధి చేసే యోచనలో తమ ప్రభుత్వం ఉందని చెప్పారు. మెట్రో రైలు రెండో దశతో పాటు మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సాయం అందించాలని కోరారు. కాగా జైకా, తెలంగాణ నడుమ అనేక ఏళ్లుగా సంబంధాలు ఉన్నాయని జైకా సీనియర్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా వ్యాఖ్యానించారు. ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 నియామకాలు నిలిపివేయండి


**టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశం**

**సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొనసాగించేందుకు ఓకే**

**పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలుచేయాలన్న న్యాయమూర్తి**

**మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్ విచారణ**

**మధ్యంతర ఉత్తర్వులు జారీ.. తదుపరి విచారణ 28కి వాయిదా**



హైదరాబాద్: గ్రూప్-1 నియామకాలను నిలిపివేస్తూ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్‌లో తాము తీర్పు వెలువరించే వరకు నియామక పత్రాలు జారీ చేయవద్దని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)కు స్పష్టం చేసింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను కొనసాగించేందుకు వెసులుబాటు ఇచ్చింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థుల డేటా నమోదు చేసే లాగ్డ్ హిస్టరీ సమర్పణతో పాటు పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని కమిషన్‌ను ఆదేశించింది. తదుపరి విచారణ 28కి వాయిదా వేసింది.

**అవకతవకలపై విచారణ జరిపించండి**

గ్రూప్-1 పోస్టులు భర్తీ చేసే క్రమంలో 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు, అసమానతలు చోటు చేసుకున్నాయని, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సిద్దిపేట శివనగర్‌కు చెందిన కె.పర్శరాములుతో పాటు మరో 19 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ వేసిన వారిలో 19 మంది ప్రభుత్వ ఉద్యోగులేనని చెబుతుండటం గమనార్హం. కాగా తమ సమాధాన పత్రాలను సరిగా మూల్యాంకనం చేయలేదని, జనరల్ ర్యాంకింగ్ జాబితాను తప్పుగా ప్రచురించారని వారు పేర్కొన్నారు. అవకతవకల తీవ్రత దృష్ట్యా విచారణకు ఆదేశించి కోర్టు పర్యవేక్షించినా సరే లేదా స్వతంత్ర న్యాయ విచారణకు ఆదేశించాలని కోరారు. తమ జవాబు పత్రాలను తిరిగి ముల్యాంకనం చేసేలా లేదా తిరిగి మెయిన్స్ నిర్వహించేలా కమిషన్‌కు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు గురువారం విచారణ చేపట్టారు.

**రీకౌంటింగ్‌తో 60 మార్కులు తగ్గాయి..**

పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'హైదరాబాద్‌లోని రెండు సెంటర్ల నుంచి 71 మంది ఎంపిక కావడం సందేహాస్పదం. మొత్తం 563 పోస్టుల్లో ఇది దాదాపు 12 శాతం. మెయిన్స్‌కు తొలుత 21,075 మంది హాజరయ్యారని ప్రకటించి, తర్వాత 21,085 మంది అని పేర్కొన్నారు. ఈ 10 మంది ఎలా పెరిగారో వెల్లడించలేదు. ఉర్దూలో 9 మంది రాస్తే.. 10 మంది అని చెప్పారు. జనరల్ ర్యాంకింగ్ ప్రకటన సమయంలో కంప్యూటర్‌లో మార్పులు చేశారు. లాగ్డ్ హిస్టరీ పరిశీలిస్తే నిజం తేలుతుంది. అయితే దీనిపై ప్రశ్నిస్తే ఆ వివరాలు మీకెందుకంటూ బెదిరిస్తున్నారు. 482 మార్కులు వచ్చిన ఓ అభ్యర్థికి రీకౌంటింగ్‌లో 60 మార్కులు తగ్గడం మరీ విచిత్రం. పరీక్షా కేంద్రాల పెంపు, ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు హాల్‌టికెట్ల నంబర్ మార్పుపై స్పష్టత లేదు..' అని చెప్పారు.

**అలాగైతే అందరూ ఎంపిక కావాలి కదా..**

టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది పీఎస్ రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 'ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్ నంబర్లు ఇచ్చాం. అయితే ప్రిలిమ్స్ హాల్‌టికెట్ నంబర్‌ను కూడా మెయిన్ హాల్‌టికెట్‌లో పొందుపరిచాం. అక్టోబర్ 27న మెయిన్స్ చివరి పరీక్ష జరిగింది. పరీక్షా కేంద్రాల నుంచి అందిన సమాచారం మేరకు హాజరైన అభ్యర్థులు 21,075 మందిగా కమిషన్ ప్రకటించింది. ఈ సంఖ్యలో స్వల్ప మార్పు ఉండొచ్చని కూడా చెప్పింది. ఆ తర్వాత ఈ సంఖ్య 21,085 అని పేర్కొంది..'అని చెప్పారు. దీంతో రిపోర్టు చేసిన తర్వాతే అభ్యర్థులు హాల్లోకి ప్రవేశిస్తారు కదా.. అదే రోజు సరైన సంఖ్య వచ్చే అవకాశం లేదా? అని న్యాయమూర్తి ప్రశ్నించారు. లేదని న్యాయవాది బదులిచ్చారు. 'రెండు సెంటర్ల నుంచి ఎక్కువ మంది ఎంపికయ్యారన్నది మరో ఆరోపణ. ఓ సెంటర్‌లో 792 మంది పరీక్షకు హాజరుకాగా 39 మంది (4.92%), మరో సెంటర్ నుంచి 864 మంది హాజరుకాగా 32 మంది (3.7%) ఎంపికయ్యారు. ఎంపికైన శాతం స్వల్పం. ఒకవేళ అవకతవకలు జరిగి ఉంటే ఆ సెంటర్లలోని అందరూ ఎంపికయ్యేవారు. అలా జరగలేదంటే ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సాగిందని తెలుస్తోంది..'అని అన్నారు.

**పోర్జరీ చేసి మార్కులు మార్చారు**

'ఓ సెంటర్ పెంచడంపై పిటిషనర్ మరో ఆరోపణ చేశారు. మెయిన్స్‌కు 45 సెంటర్లు ప్రకటించినా తర్వాత ఓ సెంటర్ పెంచాం. ఒకచోట దివ్యాంగులు పరీక్ష రాసేందుకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉండటంతో మరో కేంద్రాన్ని పెంచాం. పిటిషనర్లు చెబుతున్నట్టుగా.. పదవీ విరమణ పొందిన వారిని మూల్యాంకనానికి తీసుకోవద్దని చట్టంలో లేదు. ఇక పిటిషనర్లంతా ప్రభుత్వ ఉద్యోగులు. ఎక్కడ పని చేస్తున్నారో దాచి పిటిషన్ వేశారు. రీ కౌంటింగ్‌లో ఒకరికి మార్కులు తక్కువ వచ్చాయన్నది కూడా నిజం కాదు. తొలుత, ఆ తర్వాత కూడా ఆ అభ్యర్థికి 422.5 మార్కులే వచ్చాయి. అయితే పోర్జరీ చేసి మార్కులు మార్చారు. దీనిపై షోకాజ్ నోటీసు జారీ చేశాం. విచారణ జరుపుతాం..'అని నివేదించారు.

**పిటిషనర్ల వివరాలు సమర్పించాలి: న్యాయమూర్తి**

వాదనలు విన్న న్యాయమూర్తి.. నియామకాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పిటిషనర్లు ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్నారో పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. పిటిషనర్లు తప్పుడు వివరాలను దాఖలు చేసినట్లు నిరూపితమైనా, టీజీపీఎస్సీలో అవకతవకలు జరిగాయని తేలినా తీవ్ర చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇలావుండగా.. ఇంప్లీడ్ కాకుండా వాదనలు వినిపించడం సరికాదంటూ.. రీ కౌంటింగ్‌లో తక్కువ మార్కులు వచ్చాయని చెప్పిన ఓ అభ్యర్థిని హైకోర్టు తప్పుబట్టింది. పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది.



## మూడో రోజూ ఈడీ విచారణకు వాద్రా

న్యూఢిల్లీ: భూ ఒప్పందానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా వరుసగా మూడో రోజు గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయనను ఆరు గంటలపాటు ప్రశ్నించి, స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. మొత్తం మూడు రోజుల్లో 16 గంటలపాటు వాద్రాను ప్రశ్నించడం గమనార్హం. మూడో రోజు తన భార్య ప్రియాంకతో కలిసి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనపై, తన కుటుంబంపై రాజకీయ క్షుద్ర వేట జరుగుతోందని ఆరోపించారు. రాబర్ట్ వాద్రాపై ఈడీ త్వరలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది.

## 'సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం'



హైదరాబాద్: కేంద్రం సవరణ చేసిన వక్ఫ్ బోర్డు బిల్లుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ సంతోషం వ్యక్తం చేశారు. రాజ్యాంగం మీద ముస్లింలకు నమ్మకం ఉందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. 'వక్ఫ్ బోర్డ్ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. కేంద్రం సవరణ చేసిన వక్ఫ్ బోర్డ్ బిల్లును మేము సుప్రీంకోర్టులో చాలెంజ్ చేశాం. మా తరఫున కపిల్ సిబాల్ వాదించారు. కేవలం ఒక మతానికి మాత్రమే చట్టం ఎలా చేస్తారు?. వక్ఫ్ భూములు గవర్నమెంట్ ఇచ్చిన భూములు కావు...దాతలు ఇచ్చిన భూములు పేద ముస్లింలకు చెందాలని ఇచ్చారు. వక్ఫ్ బోర్డు లో మహిళలు ఉన్నారు తెలంగాణలో,ఏపీలో మహిళలు కూడా ఉన్నారు. అన్ని మతాల దేవాలయాల భూములు కబ్జా చేస్తున్నారు. అన్నిటికీ చట్టం తీసుకొని రావాలి.... అప్పుడు స్వాగతిస్తం. వేరే వేరే మతాల వారిని బోర్డులో నియమించడం వల్ల గొడవలు జరుగుతాయి' అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కాగా, వక్ఫ్ సవరణ చట్టం 2025పై దేశసర్వోన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ్ (సవరణ) చట్టం 2025ను సవాల్ చేస్తూ 73 పిటిషన్లు నమోదు కాగా.. గురువారం వరుసగా రెండో రోజూ సుప్రీం కోర్టు వాదనలు వింది. కొన్ని అంశాలతో ప్రాథమిక సమాధానం ఇవ్వడానికి కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వారం గడువు కోరారు. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని తెలిపారు.

## ఇద్దరు కొడుకుల గొంతుకోసి చంపి.. తల్లి ఆత్మహత్య

చోడవరం గ్రామానికి చెందిన గాంద్ర వెంకటేశ్వరరెడ్డి భార్య తేజస్విని(35), ఇద్దరు కుమారులు ఆశిష్ రెడ్డి(7), హర్షిత్‌రెడ్డి(5)లతో కలిసి బాలాజీ లేఅవుట్‌లోని సహస్ర మహేష్ హెయిట్స్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌నంబర్ 204లో ఉంటున్నారు. వెంకటేశ్వరరెడ్డి బొంతపల్లిలోని ఓ పరిశ్రమలో నాలుగేళ్లుగా పనిచేస్తున్నాడు. పిల్లలిద్దరూ స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో 1వ తరగతి, నర్సరీ చదువుతున్నారు. గురువారం ఉదయం వెంకటేశ్వరరెడ్డి డ్యూటీకి వెళ్లగా, ఇంట్లో తేజస్విని, పిల్లలు ఉన్నారు. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో తేజస్విని అపార్ట్‌మెంట్ పైనుంచి దూకడంతో పెద్ద శబ్దం వచ్చింది. ఇది విన్న అపార్ట్‌మెంట్ వారు వెళ్లి చూడగా, తేజస్విని అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. వెంటనే అపార్ట్‌మెంట్ వాసులు సెకండ్ ఫ్లోర్‌లోని తేజస్విని ఇంట్లోకి వెళ్లి చూడగా, కిచెన్‌లో ఆశిష్ రెడ్డి అప్పటికే మృతి చెంది రక్తపుమడుగులో పడి ఉండగా, హర్షిత్‌రెడ్డి కొనప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నాడు. వెంటనే అపార్ట్‌మెంట్ వారు హర్షిత్‌ను షాపూర్‌నగర్‌లోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. సంఘటన జరిగిన పరిసరాలను పరిశీలిస్తే...తేజస్విని తన ఇద్దరు కొడుకులను విచక్షణారహితంగా చంపినట్టు ఉందని స్థానికులు చెప్పారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వచ్చిన బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, అడిషనల్ డీసీపీ హన్మంత్‌రావు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌లు వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**8 పేజీల లేఖ స్వాధీనం**

తేజస్విని ఉంటున్న ఫ్లాట్‌లో పోలీసులకు 8 పేజీల ఓ లేఖ దొరికింది. అందులో తన ఇద్దరు పిల్లలకు కంటి సమస్య ఉందని, రెండు గంటలకు ఒకసారి కంట్లో మందు వేయకుంటే పిల్లలు నొప్పితో ఏడుస్తారని...దేవుడా నా పిల్లలకు ఎందుకు ఇంత బాధను ఇచ్చావు అని రాసి ఉంది. తనను అందరూ పిచ్చిది అంటున్నారని, ఆ మాటలు భరించలేకపోతున్నానంటూ ఆ లేఖలో పేర్కొంది. కాగా తేజస్విని మానసిక పరిస్థితి సరిగ్గా లేదని, అపార్ట్‌మెంట్‌లోనూ ఎవరితో మాట్లాడదని స్థానికులు అంటున్నారు.

## పుప్పాలగూడలో ఐటీ నాలెడ్జ్ హబ్

ఐపీఎస్, రెవెన్యూ అధికారులకు కేటాయించిన భూములను సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సొసైటీలకు కేటాయించిన భూముల పక్కనే ఇండ్రస్టియల్ కార్పొరేషన్‌కు సంబంధించిన సుమారు 250 ఎకరాల భూమి ఉందని తెలిపారు. మొత్తంగా 450 ఎకరాలు అందుబాటులో ఉందని వివరించారు. చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు.

**ప్రత్యామ్నాయంగానేనా..?**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సీయూ)ను అనుకుని ఉన్న 400 ఎకరాల భూమిని అభివృద్ధి చేసి 5 లక్షల మందికి ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించగా, దానిపై వివాదాలు చుట్టుముట్టిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు.. కంచ గచ్చిబౌలి భూముల్లో 100 ఎకరాల్లో తొలగించిన చెట్ల స్థానంలో మళ్లీ వృక్షాల పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో దీనికి ప్రత్యామ్నాయంగా అత్యవసరంగా ప్రభుత్వం పుప్పాలగూడలో నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం.

## దిక్కుమాలిన సర్కారును పడగొట్టం

అడుగుతున్నారు. కొందరు చందాలు వేసుకొని సర్కారును కూలగొట్టమని అడుగుతున్నారని మాత్రమే మా ఎమ్మెల్యే చెప్పాడు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అనే విషయం ప్రజలకు తెలియాలి. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగాలి. అలా అయితేనే మరో 20 ఏళ్ల వరకు ఎవరూ కాంగ్రెస్‌కు ఓటు వేయరు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. 'రేవంత్‌రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెబుతారు. అవసరమైతే ప్రజలే రోడ్డు మీదకు వచ్చి ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తారు. మా పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలు త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. వాళ్ల బతుకు అధ్వానంగా ఉంది'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**ఆత్మాభిమానం ఉంటే రాజీనామా చేయాలి**

'కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై ఆత్మాభిమానం లేని సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని విమర్శలు వచ్చినా రాజీనామా చేయకుండా దులుపుకొని బతుకుతున్నాడు. ఏడాది క్రితం రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించిన ప్రధాని మోదీ ఇప్పుడు మేల్కొని హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసం చేసిందని ఆరోపించారు. సెంట్రల్ ఎంపవర్ కమిటీ (సీఈసీ) నివేదిక ఇచ్చినా మోదీ ప్రభుత్వం స్పందించి ఎందుకు విచారణకు ఆదేశించడం లేదు. బీజేపీకి తన చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో పర్యావరణ విధ్వంసంపై విచారణకు ఆదేశించాలి. లేదా ఆర్‌బీఐ, సీవీసీ, సీబీఐ వంటి కేంద్ర సంస్థలకు అయినా దర్యాప్తు బాధ్యతలు ఇవ్వాలి'అని కేటీఆర్ మండిపడ్డారు.

**రాజకీయ ప్రయోజనాల కోసం అరాచకం**

'సీబీఐని గతంలో కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తే.. ప్రస్తుతం బీజేపీ ఈడీని విచ్చలవిడిగా వాడుతోంది. కంచ గచ్చిబౌలి భూములపై రాష్ట్ర ప్రభుత్వం, టీజీఐఐసీ ఉద్దేశాల మీద తమకు తీవ్రమైన అనుమానాలు ఉన్నాయని సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక స్పష్టం చేసింది. చెరువులను కూడా తాకట్టుపెట్టిన వైనం బయట పెట్టింది. అయినా రేవంత్ ప్రభుత్వాన్ని కాపాడేందుకు మోదీ ఆరాటపడుతున్నాడు. కేంద్రం స్పందించకుంటే ఈ నెల 27 తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థలను కలిసి ఆధారాలు అందజేయడంతోపాటు బీజేపీ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై మోదీ స్పందించకుంటే ఆయనకు వాటా ఉందని అనుకోవాల్సి వస్తుంది. సోషల్ మీడియాలో కంటే క్షేత్ర స్థాయిలోనే రేవంత్ ప్రభుత్వంపై ఎక్కువ వ్యతిరేకత ఉంది'అని కేటీఆర్ చెప్పారు.

## బెట్టింగ్ యాప్‌కు మరో యువకుడు బలి

రంగారెడ్డి: బెట్టింగ్ యాప్ మరో విద్యార్థి ప్రాణాన్ని బలి తీసుకుంది. బెట్టింగ్ యాప్స్ లో బెట్టింగ్ పాల్పడిన పవన్ అనే యువకుడు.. ఒకేసారి రూ. లక్ష పోగొట్టుకున్నాడు. దాంతో ఆత్మహత్య చేసుకున్నాడు. అత్తాపూర్ రెడ్డిబస్తీలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తన వద్ద ఉన్న ఐఫోన్.. రాయల్‌ఎన్ ఫీల్డ్ బైక్ ను సైతం అమ్ముకుని బెట్టింగ్ కు పాల్పడ్డాడు. తల్లి దండ్రులు పంపిన డబ్బులను సైతం బెట్టింగ్ లో పెట్టాడు. ఇందులో మొత్తం పోగొట్టుకోవడంతో తీవ్ర మనస్తాపం చెంది ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. పవన్ స్వస్థలం గద్వాల్ జిల్లా. పవన్ మరణవార్త విని కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.





## జూలకంటి పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం, మజ్జిగ స్టాల్ ను ఏర్పాటు చేసిన మంజుల వెంకటేశ్వర్లు.

### చలివేంద్రం, మజ్జిగ స్టాల్ ను ప్రారంభించిన జూలకంటి.

పల్నాటి బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17.మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ల మహోత్సవం, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన్నాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిక పంపిణీ స్టాల్ ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా స్థానిక చినకాన్వెంట్ సెంటర్ లో మజ్జిగా స్టాల్ ను, అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లు మార్గం ముందు భాగంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం తిరునాళ్ల కు వచ్చేస్తున్న భక్తులకు మజ్జిగా, మంచి నీరును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హెల్త్ చెకప్ చేయించుకున్న జూలకంటి.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17.మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం స్వామి వారిని దర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఆలయం గాలి గోపురం పక్కన వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడున్న మందులను, వైద్య పరికరాలను పరిశీలించారు. షుగర్ ఎంత ఉందో ఒకసారి చూడమ్మ డాక్టరమ్మ అని అక్కడున్న సిబ్బందిని అడిగి,షుగర్,బీపీ పరీక్షలు చేయించుకున్నారు బ్రహ్మారెడ్డి. రక్త నమునాలు సేకరించిన సిబ్బంది.. షుగర్ నార్మల్ గా ఉందని పరీక్షించిన మిషన్ రిపోర్టును ఆయనకు చూపారు. అనంతరం బీపీని చెక్ చేసుకున్నారు. దీంతో సంతృప్తి పొందిన ఎమ్మెల్యే .. అయితే షుగర్,బీపీ మిషన్లు బాగానే పనిచేస్తున్నాయన్న మాట అంటూ చమత్కరి మాట్లాడే సరికి.., అక్కడున్న వారంతా సంతోషంగా నవ్వుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అధికారులు ఉన్నారు.

## ప్రతి ఏటా అన్నదానం అభినందనీయం.

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్ , ఏప్రిల్ 17.



పల్నాడు ప్రజల ఇలవేల్పు మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పల్నాడు బ్రహ్మానాయుడు కూరగాయ మార్కెట్ కమిటి మాచర్ల వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. గురువారం స్థానిక కూరగాయ మార్కెట్ నందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం తిరునాళ్ల మహోత్సవానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. అన్నదాన కార్యక్రమానికి ముందుగా పార్క్ సెంటర్ లో ఉన్న పల్నాడు రాజ్యం మహామంత్రి స్వర్గీయ శ్రీ పల్నాటి బ్రహ్మానాయుడు గారి విగ్రహానికి బ్రహ్మారెడ్డి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎమ్మెల్యే జూలకంటి తోపాటు తనయుడు గౌతమ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న జూలకంటి.

### పల్నాడు పాడి పంటలతో సస్య శ్యామలంగా ఉండాలి ,జూలకంటి.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్ , ఏప్రిల్ 17.

పల్నాడు ప్రజల ఆరాధ్య దైవం మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ తిరునాళ్ల సందర్భంగా ఆలయం కొలువుదీరిన స్వామి వార్లను స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలతో పల్నాడు సస్యశ్యామలంగా తులతూగాలని స్వామి వారికి మొక్కుకున్నారు. అనంతరం స్వామి వారి దర్శనానికి అశేషంగా తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అధికారులు ఉన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జూలకంటి.

### రైతు వెన్ను విరిచిన దుర్మార్గుడు జగన్ రెడ్డి.ఎమ్మెల్యే జూలకంటి




పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17.

ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నివిధాలుగా రైతుల వెన్ను విరిచిన దుర్మార్గ పాలకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దుయ్య పట్టారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని దుర్గి ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొని, రైతులకు పరికరాలను అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయాన్ని కూల్చి,రైతాంగాన్ని దగా చేసి రాష్ట్రాన్ని ఎడారిగా మార్చారని జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్న వడ్డీతో రుణాలకు మంగళం పాడి ,ధరల స్థీరికరణ, ప్రకృతి విపత్తుల కు నిధులు కేటాయించకుండా రైతులను దారుణంగా మోసం చేశాడని ధ్వజమెత్తారు. 2014 %-% 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో హార్టికల్చర్, సెరి కల్చర్,ఆక్వా కల్చర్ వంటి వ్యవసాయ అనుబంధ రంగాలన్నీ ఘననీయంగా వృద్ధిని పుంజుకున్నాయని చెప్పారు. జగన్ రెడ్డి గద్దెనెక్కిన తరువాత వాటిని గాలికొదిలేసి, రైతులను సర్వనాశనం చేశారని చెప్పారు. వెలిగొండ, పోలవరం వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టులన్నింటినీ అటకెక్కించి, చోద్యంచూశారని విమర్శించారు. తొడలు కొట్టి, మీసాలు దువ్విన ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి అనిల్ కుమార్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి అని ఎద్దేవ చేశారు. పల్నాడు రైతుల దృక్పథం మారాలి! పల్నాడు రైతులు సాంప్రదాయ వ్యవసాయానికి స్వస్తి చెప్పి,సెరీ కల్చర్, హార్టికల్చర్ రంగాల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీఠ వేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఒకదానిని ఫైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి,నియోజకవర్గం రైతాంగానికి అవగాహన సదస్సులను నిర్వహించి, అవగాణ పరచే చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి, మిరప పంటలను తగ్గించి, పట్టు ఉత్పత్తి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. అనంతరం సబ్సిడీ పై 35 మంది రైతులకు మంజూరైన 41 లక్షల విలువ చేసే వ్యవసాయ యంత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్ రెడ్డి, రెంటచింతల, వెల్దుర్తి, దుర్గి, మాచర్ల రూలర్ మండాల నుంచి వ్యవసాయ శాఖ ఏవోలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రెస్ నోట్ మున్సిపల్ కార్మికుల బిడ్డలకే ఉపాధి కల్పించాలి

### పనిముట్లు కార్మికుల డబ్బులతో కొనిపించడం అన్యాయం.

### - జివిఎంసి జోన్త్రీ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా




జనసముద్రం న్యూస్, చిన్న వాల్తేర్,విశాఖపట్నం,ఏప్రిల్17జివిఎంసిలో పనిచేస్తున్న (ఆప్కాస్‌లో ఉన్న) కాంట్రాక్ట్ కార్మికులు 30సం?లు పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికులకు, అకాలమరణం పొందిన కార్మికులకు, అనారోగ్యం పాల్కె వైద్యం పొందుతున్న కార్మికుల కుటుంబాల బిడ్డలకే ఉపాధి కల్పించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆర్గనైజ్ సెక్రటరీ వి.కృష్ణారావు డిమాండ్ చేసారు.ఆశీలమెట్ట వద్ద ఉన్న జివిఎంసి జోన్ త్రీ కార్యాలయం ఎదుట జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలో కృష్ణారావు మాట్లాడుతూ నగర జనాభా పెరుగుతున్నా కార్మికుల సంఖ్య పెరగటం లేదన్నారు. నలుగురు పనిచేయాల్సిన దగ్గర ఒకరితో చేయించడం సరికాదన్నారు. 60ఏళ్ళు దాటినవారు, చనిపోయినవారు, అనారోగ్యం పాల్కెన కార్మికుల పోస్టులు ఖాళీలున్నప్పటికీ వాటిని భర్తీచేయడం లేదన్నారు. 2023 ఆగష్టులో నాటి కమీషనర్ వ్రాతపూర్వకంగా మినిట్స్ రూపంలో ఒప్పందంలో కార్మికుల బిడ్డలకు ఉపాధి కల్పిస్తామని చెప్పి దానిని తుంగలో తొక్కారన్నారు. మరోవైపు కార్మికులకు పనిముట్ల, సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా కార్మికుల డబ్బులతోనే చీపుర్లు వంటివి కొనిపించడం జివిఎంసికే అవమానకరమన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ఓట్ల కోసం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇస్తున్నా వాటిని అమలు చేయడం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం పర్మినెంట్ చేయకుండా ఆప్కాస్ పెట్టి అందులో మున్సిపల్ కార్మికులను చేర్చిందన్నారు. నేడు టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను తెస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. అంటే కార్మికులను పర్మినెంట్ చేయం, మరింత ఆర్థిక దోపిడీకి గరయ్యే పనిచేపడతామంటున్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు. జోన్ త్రీ కమిటీ కార్యదర్శి జె.ఆర్.నాయుడు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం జీవో ఆర్‌టి నెంబర్ 96 ప్రకారం మినిమం టైమ్ స్కేలు అమలు చేయాలని, హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుధ్యం, మలేరియా, చెత్త తరలించే ఎంఎస్ఎఫ్ డ్రైవర్లు, నీటి సరఫరా, యుజిడి కార్మికులు, డేటాఎంట్రీ ఆపరేటర్లను, పార్కులు, అర్టికల్చర్ విభాగాల్లో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని, క్లాప్ డ్రైవర్లు, లోడర్లు, బదిలీ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కె.కుమారి, పి.వెంకటరావు, ఆర్.శ్రీనివాస్, ఈ ఆదినారాయణ, కొండమ్మ, విజయ, రాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మధ్య దళారులకు, ప్రైవేట్ ఏజెన్సీలకు కాంట్రాక్టు / ఔట్ సోర్సింగ్ కార్మికులను తాకట్టు పెట్టి అమ్మేయకండి.




జనసముద్రం న్యూస్,గాజువాక, విశాఖపట్నం,ఏప్రిల్17 జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ర్యాలీ శ్రీకృష్ణదేవరాయలు సెంటర్, కోర్టు మీదగా గాజువాక జోనల్ ఆఫీస్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పి. వెంకట్ రెడ్డి, ఎం. రాంబాబు పాల్గొని మాట్లాడుతూ, గతంలో ఈ కాంట్రాక్టు ఏజెన్సీలు, ప్రతినెల జీతాలు ఇవ్వకపోవడం. ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్, సరిగ్గా ఆయా సంస్థలకు చెల్లించక కార్మికులు ఎప్పటి కప్పుడే గోల గోల చేస్తుండేవారు. 20 - 25, ఏళ్ళుగా విష వాయువుల మధ్య ప్రాణాలుకు తెగించి ప్రజా ఆరోగ్యం కోసం పనిచేస్తున్నాం. ఇప్పటికైనా మాపై కరుణించి, మినిమం టైం స్కేల్ (ఎం టి ఎస్) లేదా పర్మినెంట్ చేస్తారని నమ్మకంతో ఉన్నాం. అని అన్నారు. 2023సం,.డిసెంబర్ 2024సం ,.జనవరి మధ్యలో సమ్మె కాలపు ఒప్పందాలు జీవోలు విడుదల చేసి అమలు చెయ్యాలని ప్రభుత్వం కు మీ ద్వారా తెలియపరుస్తున్నాం. అని జోనల్ కమిషనర్ శేషాద్రి కి వినతి పత్రం అందజేశారు. జీవో నెంబర్ 36 ప్రకారం వాటర్ సప్లై, ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెరుగుదల కోసం, అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్ లక్ష రూపాయలు చెల్లించాలని, ఎక్స్ గ్రేషియా సాధారణ మరణం కు 2 లక్షలు యాక్సిడెంట్లు అయితే ఏడు లక్షలు ఇవ్వాలని. దహన సంస్కారాలకు 20,000/- కోసం. మహిళా కార్మికులకు క్యాజువల్ లీవులు ఉన్న వాటిపై ఎగ్స్ట్రా ఐదు రోజులు ఇవ్వాలని తదితర అంశాలపై జీవోలు విడుదల చేసి అమలు చేయాలని అని అన్నారు. జివిఎంసి సంబంధించి లోకల్ గా పనిచేసే కార్మికులకు సేఫ్టీ పరికరాలు, సబ్బులు, కొబ్బరి నూనె డబ్బాలు, గ్లోజులు, మాస్కులు ఇవ్వటం లేదు. అలాగే పనిముట్లు, చీపుర్లు, కాలువ పారులు చవాకులు, తోపుడు బళ్ళు సరఫరా లేదు. ముఖ్యముగా వివిధ సెక్షన్లు కు పంపిన కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ కార్మికులను వెనక్కి పంపించాలి. పనిచేసే వాళ్ళ కంటే పెత్తనం చేసే వాళ్ళు ఎక్కువగా ఉన్నారు. రిటైర్మెంట్ %డ% డెత్ పోస్టులు భర్తీ చేయాలి. అనారోగ్యం పాలైన పారిశుద్ధ్యం కార్మికుల బదిలీగా పనిచేస్తున్న వాళ్లు పేర్లు మార్పు చేస్తారని అలాగే తొలగించిన మలేరియా కార్మికులను మరల విధుల్లోకి తీసుకోవాలన్నారు. డైలీ 450/- వేజ్ కార్మికులకు బకాయి వేతనాలు 10 నెలలో నుండి చెల్లించలేదు. అసలు వీళ్ళు ఎంత మందిని నియమించారు లెక్కలేదు అని ప్రశ్నించిరి. జోనల్ కమిషనర్ స్పందించి ప్రభుత్వంకు ఈ నిర్ణయం వ్రాసి పెట్టారు. గొలగాని అప్పారావు, జనరల్ సెక్రెటరీ గొల్ల రాము, నక్క నాగరాజు, సోమధుల గణేష్, మీనాక్షి, అరుణ, సత్యవతి, రాజు, సూర్యనారాయణ, సూరిబాబు, బాలరాజు, సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి.

### నిషేధిత మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి.

### నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్.



రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17

రాయచోటి, ఏప్రిల్ 17 వ తేదీన గురువారం నాడు రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., అధ్యక్షతన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ “నేర సమీక్షా సమావేశం” నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని సీఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## మసీదులకు విద్యుత్ బకాయిలు కొరకు ఆర్థిక సహాయం ప్రకటించిన జూలకంటి.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17. మాచర్ల పట్టణంలోని మసీదులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు పట్టణంలోని 15 మసీదులకు విద్యుత్ బకాయిలు ఉన్నాయని ఎమ్మెల్యే జూలకంటి దృష్టికి తీసుకురాగా తాను ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించాడు. అందులో భాగంగా 15 మసీదులకు సంబంధించి రూ.1.15 లక్షల నగదును స్థానిక మర్కస్ మసీదులో ఆయా మసీదుల నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.





## పుట్టపర్తి లో టిడిపి జిల్లా కార్యాలయాన్ని పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కుర్ల గుండ అంజనప్ప

పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17:-శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్ప లు పరిశీలించారు.జిల్లా కేంద్రం పుట్టపర్తి లో టీడీపీ కార్యాలయం పుట్టపర్తి సమీపంలోని మామిళ్ళ కుంట సమీపంలో నూతన కార్యాలయం రూపుదిద్దుకుంది.నూతన కార్యాలయాన్ని గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పరిశీలించారు. కార్యాలయంలో ఫర్నిచర్ తో పాటు ఫ్యాన్లు కుర్చీలు తగినన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.అతి త్వరలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ,జిల్లా మంత్రులు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జూలకంటి.

### - జై చెన్నకేశవ .జై జై చెన్నకేశవ .





పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17. పల్నాడు ప్రజల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్ని రథంను లాగటం జరిగింది మరియు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి గారు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

## ఆపదలో ఉన్నవారికి ఇప్పటివరకు 15 సార్లు రక్తదానం చేసిన వేల్పుల సుధాకర్

లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17



లక్కి రెడ్డి పల్లె మండలం తెలుగు యువత న్యాయవాది వేల్పుల సిద్దయ్య సహకారంతో తెలుగు యువత అధ్య క్షుడు ఫకీరయ్య ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితులలో ఆపరేషన్ కోసం రాయచోటి గవర్నమెంట్ హాస్పిటల్ లో సీరియస్ గా ఉన్నటువంటి పేషెంట్ కు లక్కిరెడ్డిపల్లి వాస్తవ్యులు వేల్పుల సుధాకర్ రక్త దానం చేయడం జరిగింది ఆయన ఇప్పటివరకు 15 సార్లు రక్త దానం చేసినట్లు ఆయన తెలియజేశారు స్వంత ఖర్చులతో వచ్చి రక్త దానం చేసే మంచి మనస్సు సుధాకర్ ను బ్లడ్ ను స్వీకరించి ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకున్న వాళ్ళందరూ రక్తదాత సుఖీభవ అని దీవిస్తున్నారు . ఒక ప్యాకెట్, గవర్నమెంట్ హాస్పిటల్ లో దీప బ్లడ్ బ్యాంక్ నుంచి ఇప్పించడం మరియు ఎక్స్చేంజ్ చేసి మరొక ప్యాకెట్ స్వచ్ఛందంగా ఇచ్చి లక్కిరెడ్డిపల్లి లో మౌలా అను అతని భార్యకు రెండు ప్యాకెట్లు రక్తాన్ని ఎక్కించడం జరిగింది డాక్టర్లు సకాలంలో రక్తాన్ని అందించినందుకు ప్రమాదం నుంచి బయట పడ్డారు అని అలాగే సుధాకర్ కి మరియు ధన్యవాదాలు తెలియజేశారు




## ప్రకృతి వ్యవసాయంలో నవధాన్య కిట్స్ తయారీ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17

లక్కిరెడ్డిపల్లి మండలంలో లక్కిరెడ్డిపల్లి యూనిట్ లో నవధాన్య విత్తనాల కిట్లు 106 తయారు చేయడం జరిగిందికిట్టురేటు :-1000కేజీ:-12.50రకాలు:-30ఈ కిట్టు వల్ల లాభం నేల సారవంతం పెరుగుతుంది అలాగే నేలలో తే మశాతం పట్టి ఉంచే గుణం అనేది పెరుగుతుంది 365 రోజులు భూమిని కప్పి ఉంచవచ్చునేలలోపోషకాలు సూక్ష్మ పోషకాలు నేలకు అందించవచ్చుముఖ్యంగా మామీడి తోటల్లో పూత నిలబడడం లేదు మామిడి తోటల్లో నవధాన్య విత్తనాలు చల్లడం వలన పూత పిందెలు నిలబడే దానికి నమస్కారం ఉంటుంది కాబట్టి నేల ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ నవధాన్య సాగు అనేది చాలా మంచిది కాబట్టి ప్రతి రైతు నవోదయ సాగు చేయాలని కోరుకుంటున్నామమండలానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మోడల్ మేకర్ సరస్వతి మండల యూనిట్ ఇంచార్జ్ గంగిరెడ్డిఐ సి ర్ పి లు:-గణేష్, అంజనమ్మ, ధనలక్ష్మి, రాధ, కనకమ్మా, రైతులు హాజరు కావడం జరిగింది..

# దళితుల సమాన అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17.మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాస్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బొల్లెద్దుల ప్రకాష్ బాబు,కార్యనిర్వహణ కార్యదర్శి మాచెర్ల వాసు,నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి రవి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని మరోసారి చంద్రబాబు రుజువు చేశారని, ఎస్సీ ఉప వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం తో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దాని పై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదిక పై కేబినెట్ చర్చించి, వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే ఎస్సీ వర్గీకరణ వివాదం మొదలైందని, మాల, మాదిగ సహా 59 కులాలు, ఉపకులాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డ్ కులాలుగా గుర్తించారని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1,38,78,078 మంది. వీరిలో మాదిగలు 67,02,609 కాగా, మాలలు 55,70,244. మాదిగల జనాభా మాలలకంటే 11,32,365



మంది ఎక్కువ అని అన్నారు. 1997 లో ఏ, బీ, సీ, డీ గా వర్గీకరణ చేయాలని ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణ ఉద్యమం ఉప్పెనలా సాగడంతో షెడ్యూల్డ్ కులాల మధ్య నెలకొన్న సామాజిక అసమానతలు అధ్యయనం చేసేందుకు 1996 సెప్టెంబర్ 10న రామచంద్రరాజు కమిషన్ ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఈ డిమాండ్ కు అనుకూలంగా తీర్మానం చేశారని అన్నారు. 1997 జూన్ 6న ప్రభుత్వం జీవో ద్వారా షెడ్యూల్డ్ కులాల కోటాను వర్గీకరించింది. ఈ జీవో ప్రకారం ఎస్సీలను ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా వర్గీకరించారని అన్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదంతో అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఏ గ్రూపులో రెల్లి సహా 12 కులాలు, బీ గ్రూపులో మాదిగ సంబంధిత 18 కులాలు, సీ గ్రూపులో మాల కులస్తులతో పాటు మరో 24 కులాలు, డీ గ్రూపులో ఆది ఆంధ్ర కులాలను చేర్చారని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని ధర్మాసనం తుది తీర్పు ఇచ్చిందన్నారు. కేబినెట్ ఆమోదంతో ఎస్సీ లందరు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న దళితులందరూ కూటమి ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ముఖ్యంగా వర్గీకరణకు సహకరించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రుణపడి ఉంటామని ముక్తకంఠంతో అందరూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి పార్టీ ఎస్సీ సెల్ సోషల్ మీడియా అధ్యక్షులు కలివేల మరియ దాస్,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అదిరాల ప్రసాద్, ఐదు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుల విజయ్, కాల్వ పేరయ్య, కలివల వెంకయ్య , దేగల జ్ఞానయ్య,మాచెర్ల బాబు , పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొడ్డా చందు, లూర్దు రాజు, ధర్మవరం రామకృష్ణ,దేగల యాకోబు, మహేష్, సంసోను , దవులూరి మరియ దాస్,కనకయ్య, బెంజి,పున్నారావు తదితర మాల, మాదిగ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## మద్దిరేవులలో దోమల నివారణకు మలాథియన్ పిచికారి

లక్కిరెడ్డిపల్లి : జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17 మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి, మాలపల్లి, ఎగువ మాదిగ పల్లె లలో గురువారము దేవలంపల్లి పి హెచ్ సి సబ్ యూనిట్ అధికారి ఎన్. దేవదానం ఆధ్వర్యంలో గృహాలలో, పాఠశాలలకు, దేవాలయాల్లో, మలాథియన్ మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ మందును పిచికారి చేయడం వల్ల ఇంటి లోపల దోమలు, ఈగలు , బొద్దింకలను నియంత్రిస్తుంది పేర్కొన్నారు. గిడ్డంగులు, నీటి నిల్వ ప్రాంతాలలో తెగుళ్ల నష్టాన్ని నివారిస్తుందన్నారు. గ్రామంలో విష జ్వరాలు రాకుండా ప్రజలు దోమతెరలను వాడాలని అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గృహాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం నీటి తొట్లను శుభ్రం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను కూడా చల్లించడం జరుగుతుందని అన్నారు. వైద్య అధికారుల సూచన మేరకు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గ్రామం పచ్చదనంగా ఉండాలంటే ప్రతి ఇంటిలో చెట్లను నాటుకొని పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ రజినీష్ రెడ్డి, ఏఎన్ఎం విజయ్ కుమారి, ఆశ వర్కర్ అరుణ, వార్డు మెంబర్ అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ ఉద్యమ డే నీ జయప్రదం చేయండి

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్17,భూదాన్ ఉద్యమం ప్రారంభమయి నేటికి 75 సంవత్సరాలు అయ్యిందని విశాఖ సర్వోదయ మండల్ నాయకులు డాక్టర్ వేమాలి త్రినాధ్ చెప్పారు,,1951 లో ఆచార్య వినోభాభావే ఆధ్వర్యంలో సర్వోదయ మండల్ ఏర్పాటు చేయడం జరిగిందని సర్వోదయ మండల్ అప్పటినుంచి దేశ వ్యాప్తంగా భూదాన ఉద్యమాలు నిర్వహించిందని ఎందరో పేద ప్రజల్లోనూ ఆ ఉద్యమాల ఫలితంగా భూ పంపిణీ జరిగిందని చెప్పారు,,నేటికి 75 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భముగా భవిష్యత్తు కార్యాచరణ కోసం హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని చెప్పారు,,





## వంశీ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన మండల బిజెపి నాయకులు

### - బెల్ట్ షాపు వల్ల అనారోగ్యంతో మృతి చెందిన వంశీ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధిఏప్రిల్ 17ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పాలచర్ల గ్రామం బెల్ట్ షాపు వలన అనారోగ్యంతో మృతి చెందిన వంశీ కుటుంబాన్ని మండల బిజెపి నాయకులు పరామర్శించారు.జీలుగుమిల్లి మండలం పాలచర్ల రాజవరం గ్రామంలోని ఇటీవల మృతి చెందిన కాకాని వంశీ వయస్సు (22 )సంవత్సరాలు వారి కుటుంబ సభ్యులను పాలచర్ల రాజవరం గ్రామంలో ఇంటి వద్ద ప్రమర్శించారు. ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సంఘటన పైన పలువురు మహిళలు పలు ఆరోపణ చేశారు. నేటి వరకు కూడా గొలుసు దుకాణాలను తొలగించుకుపోవడంతో చారు వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన పైన చింతిస్తున్నామని, ఇటువంటివి పూనరావృతం కాకుండా చూస్తామని వారన్నారు. జిల్లా ఉన్నతాధికారులతోనూ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చాత్రాతి లీల ప్రసాద్ , మండల బిజెపి గౌరవ అధ్యక్షులు కొండపల్లి దుర్గాప్రసాద్, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు మండల సెక్రెటరీలు సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## జనసేనపార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు చేతుల మీదుగా 22000/- వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్17

ప్రగడవరం పంచాయతీ నరసింగాపురం గ్రామంలో మధ్యాహ్నపు సత్యనారాయణ అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబం ఉండటానికి ఇల్లు కూడా లేకపోవడంతో ఒక నిరుపేద కుటుంబానికి జనసేనపార్టీ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మధ్యాహ్నపు సూరిబాబు ఈరోజు చింతలపూడి మండల జనసేనపార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు చేతుల మీదుగా 22000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సహాయం అందించడంలో ముందుండి నడిపించిన నల్లగోపు సూర్యచంద్రరావు , మాదాసు రాంబాబు , ప్రగడవరం గ్రామపార్టీ అధ్యక్షులు కోసాన చంద్రబాబు మధ్యాహ్నపు వెంకన్న మరియు నరసింగపురం గ్రామ జనసేనపార్టీ నాయకులందరూ కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు ఆగ్స్ కుమార్ మాదాసు అజయ్ తోట ప్రసాదు బంటు లక్ష్మణరావు కాలాబత్తుల రాజేష్ గ్రామ్ పార్టీ నాయకులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది


## ఏ.పీ ,సీ.ఎం, సి బి ఎన్ పుట్టినరోజు నిరుపేద మహిళల పండుగ

ముక్కా వారి పల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద మహిళలకు టైలరింగ్ కుట్టు మిషన్లు ఉచితంగా అందిస్తున్నట్లు టైలరింగ్ కుట్టు మిషన్ల అర్హత కలిగిన మహిళలు రెండు రోజులలో జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం ముక్కావారిపల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండప సమీపంలో దరఖాస్తు చేసుకొనవలెను దరఖాస్తులను పరిశీలించి అర్హులైన మహిళలకు ఏ పీ, సీ ఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజున 20.04. 2025 న ఉదయం 09: 20 నుండి భారీ కేక్ కటింగ్ అనంతరం నిరుపేద మహిళలకు ఉచితంగా టైలరింగ్ కుట్టు మిషన్లు వితరణ చేయడం అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం తెలిపారు ముఖ్య గమనిక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిమానులు భారీ అన్నదాన కార్యక్రమమునకు నిత్యవసర సరుకులు అనగా బియ్యం, కందిబేడలు, కూరగాయలు ఇలా ఎవరికి తోచిన నిత్యవసర సరుకులు వారు స్వయంగా అందించు గొప్ప అవకాశం కలదని తెలుగుదేశం పార్టీ అభిమానులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిమానులు స్వయంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ లోకేష్ బాబు ప్రత్యేకంగా ఒక ప్రకటనలో తెలిపారు.





## జాతీయ పురస్కార అవార్డు గ్రహీత కళాకారుడు పంతగాని పెంచలయ్య

ముక్కా వారి పల్లె, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 17 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ప్రముఖ సినీ ఆర్కెస్ట్రా ఆలాపన సినీ ఆర్కెస్ట్రా చైర్మన్ పంతగాని పెంచలయ్య భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్నో మార్లు తన కంఠం ద్వారా ఎన్నో గాణాలను వినిపించి జాతీయ అవార్డును కైవసం చేసుకున్న పంతగాని పెంచలయ్య జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ అంతర్జాతీయ గౌరవ అధ్యక్షులు ఏ అరుణ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు పలువురు ప్రముఖులు శాలువాతో సన్మానించి దుశ్యాలవాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీలో బీసీలకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని నియోజకవర్గం బీసీ నాయకులు డిమాండ్ చేశారు





జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 17

నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీ లకి కల్పించాలని లింగపాలెం మండలం బీసీ సెల్ అధ్యక్షులు పిల్లల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేసేరు. చింతలపూడి మండలంలో వి కే య%శీ% ఫంక్షన్ హాల్ వద్ద బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అంటేనే బీసీ లు అని బీసిలు అంటేనే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా టీడీపీ పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తున్నామని తెలిపారు. అదే విధంగా చింతలపూడి నియోజకవర్గం లో లక్ష మంది బీసీ ఓటింగ్ ఉందని, ఎస్సీ లు లక్ష ఓటింగ్ ఉందని,బీసీ లు ఎక్కువ ఉన్నారు కాబట్టి బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నాలుగు మండలం అధ్యక్షులు లలో 3 టీడీపీ మండలం అధ్యక్షులు పదవులు బీసీ లకు ఇవ్వాలని, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఎఎంసీ చైర్మన్ పదవి బీసీ లకి కేటాయించలని కోరారు.ఈ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో దాసరి శ్యామ్ సుందర్ శేషు సాయిల సత్యనారాయణచిన్ను శ్రీనివాస యాదవ్పిల్లల శ్రీనివాస్ యాదవ్ మరిదు వెంకట్రావు కొప్పెర్ల నాగరాజుకొండిబోయిన యువరాజు తాళం సోంబాబు పామర్తి సత్యనారాయణకొండు బోయిన సురేష్చింతలపూడి నియోజకవర్గ నాలుగు మండలాల బీసీ నాయకులుతదితరులు పాల్గొ

# ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లాలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి**

**సోలార్ ప్రాజెక్టుల భూసేకరణను వేగంగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17: -ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా,సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా,సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు,స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు,ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.స్థానిక శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ లో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి యస్ చేతన్, ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు.ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు.జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని,తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు.నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది.ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలి.చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు.జిల్లాలో చేపట్టిన ఎంఎస్ ఎమ్ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు.ఉద్యం డేటా మరియు ఎంఎస్ ఎమ్ఈ డేటా తేడాలు ఉండరాదన్నారు.ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎం ఎస్ ఎం ఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాల లో తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాచవరం మండలం చెన్నాయ్ పాలెం గ్రామంలో ఘనంగా ఎమ్.పీ.పీ. స్కూల్ యానివర్స్ డే

చెన్నాయ్ పాలెం :-మాచవరం మండలం చెన్నయ్యపాలెం గ్రామం నందు ఎంపీ పీ స్కూల్లో ఈరోజు ఘనంగా యానివర్స్ డే జరుపుకున్నారు. స్కూల్ హెచ్ ఎమ్ రాంబాబు ఆధ్వర్యంలో పిల్లలు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు. నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ హెచ్ ఎమ్ రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ కి దీటుగా గవర్నమెంట్ స్కూల్లో కూడా ఐఐటి పౌండేషన్ నేర్పిస్తున్నామని అలాగే 100% ఇంగ్లీష్ మీడియం మరియు ప్రతిరోజు పిల్లలకు నాణ్యమైన భోజనము వారానికి గుడ్లు వేరుశెనగ చెక్కిలు రాగి జావా ప్రతి విద్యార్థికి మూడు జతల ఉచిత యూనిఫామ్ టెక్ట్స్ బుక్స్ గవర్నమెంట్ స్కూలు నందు ఇస్తున్నామని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల కొరకు విశాలమైన తరగతి గదులు ఆట స్థలము ప్రతిరోజు యోగా వ్యాయామం, ఆటలు నేర్పుతున్నామని అన్నారు. కార్పొరేట్ స్కూల్లో కన్నా దీటుగా పరిశుభ్రమైన టాయిలెట్లు నిర్వహణ పాఠశాలలో స్వచ్ఛమైన ప్యూరిఫైడ్ త్రాగునీరు సదుపాయము పూర్తిగా విద్యుతీకరించబడిన ఆర్సిసి బిల్డింగు నెలకు ఒకసారి విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు ప్రతి సంవత్సరము ఉచితంగా ఐరన్ ఫోలిక్ మాత్రలు ఆల్బెండ్ జోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.100/ పర్సెంట్ ట్రైన్డ్,గ్రాడ్యుయేషన్





అండ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హతలు కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులచే బోధన పిల్లలకు ఆనందమైన ఆరోగ్యము ఒత్తిడి లేని చదువులు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.మరియు 2025 -2026 వ సంవత్సరానికి గాను ఒకటి నుండి అయిదు తరగతుల వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయి అని మరియుఈనెల 21వ తారీకు నుంచి 23వ తారీకు వరకు డోర్ క్యాంపెయిన్ నిర్వహించబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నై పాలెం





గ్రామ సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య మరియు గ్రామ ప్రతినిధులు, పేరెంట్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి,విష్ణు దేవాలయానికి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ**

**ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.17)

జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గంలోని ముడుచింతలపల్లి మండల పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు విష్ణు,దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి 50 లక్షల నిధుల మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,టీపీసీసీ సీనియర్ నాయకులు ఉద్దెమర్రి నర్సింహా రెడ్డి విచ్చేసి ఆలయ చైర్మన్,ధర్మకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి రెండు రాజగోపురాలు,పుష్కరిణి,నిరాలి మండపం,పుష్కర ఘాట్ వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఉద్దెమర్రి ఆలయ చైర్మన్,ధర్మకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి 50 లక్షల నిధుల మంజూరు చేయించడం జరిగిందని,నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకి,జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,ఆడెప్ ఉమా మహేశ్వరీ ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లేశ్వరి మృతికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి.

## మండల బహుజన సంఘాల నాయకుల డిమాండ్

దామరచర్ల మండలం.ఏప్రిల్ 17.(జనసముద్రం న్యూస్):

కులవివక్షకు బలైన మల్లేశ్వరి మరణానికి కారణమైన జాన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బహుజన సంఘాల నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్,సందాల శంబయ్య డిమాండ్ చేశారు,గత కొన్ని రోజుల క్రితం కుల వివక్షత కారణంగా బలైన మల్లేశ్వరి మృతిని ఉద్దేశించి మండల కేంద్రంలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు,ఇట్టి సందర్భంగా ఎస్సీ సంఘాల నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్,సందాల శంబయ్య,కొమ్ము దాసు మాట్లాడుతూ నిడమానూరు మండలం బొక్కమంతలపాడు గ్రామం ఎస్సీ మాదిగ కులానికి చెందిన మల్లేశ్వరితో గత కొన్ని సంవత్సరాలుగా జాన్ రెడ్డి అనే వ్యక్తికి పరిచయముందని మల్లేశ్వరిని పెళ్లి చేసుకుంటానని నమ్మించిన జాన్ రెడ్డి మోసం చేసి మరో మహిళను పెళ్లి చేసుకోవడంతో మనస్థాపానికి గురైన మల్లేశ్వరి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపిందన్నారు,కుటుంబ సభ్యులు బంధువులు మృతదేహంతో అదే గ్రామంలో జాన్ రెడ్డి ఇంటి వద్ద భారీగా మోహరించి ధర్నా చేశారని ఈ ఘటనతో పోలీసు వారు బెదిరింపులకు గురిచేయడం తల్లిదండ్రులను రాజీ చేసుకోమని ఒత్తిళ్లు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు,ఇప్పటికి నిందితులు పరారీలోనే ఉన్నారని అరెస్ట్ కాలేదని ఎఫ్ఐఆర్ లో జాన్ రెడ్డి అతనికి సహకరించిన బంధువుల పేర్లు చేర్చాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి ఫాస్ట్రాక్ట్ కోర్ట్ ద్వారా విచారణ జరిపి నిందితులకు కఠినంగా శిక్షంచాలని బహుజన సంఘాల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు,లేదంటే మల్లేశ్వరికి న్యాయం జరిగే వరకూ హైవే రోడ్లపై బైఠాయించి భారీ ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఇట్టి సమావేశంలో దళిత సంఘాల నాయకులు ఆకారం గోపాల్,పోకల రవికుమార్,కొత్తపల్లి శ్రీను,వట్టేపు మధు, సోమయ్య,మహంకాళి సురేష్ తదితరులు వున్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కటికల



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 17, కారంపూడి. పల్నాటి ముద్దు బిడ్డ మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ నందరెడ్డి కి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు కారం పూడి పట్టణ టీడీపీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయననిండునూరేళ్ళుఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలకం ధ్వంసం

## ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు



చిగురుమాడి :ఏప్రిల్ 17 (జన సముద్రం న్యూస్)

చిగురుమామిడి:హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి సొంత గ్రామంలో ఇటీవల సీసీ రోడ్ల నిర్మాణం నిమిత్తం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వేసిన శిలా ఫలకాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.సమాచారం తెలుసుకున్న చిగురుమామిడి ఎస్ఐ సందబోయిన శ్రీనివాస్ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన సంఘటనపై పూర్తి వివరాలు ఆరా తీస్తున్నారు.శిలాఫలకాన్ని ధ్వంసం చేసే అవసరం ఎవరికీ ఉంది,ఇది ఆకతాయిల పన,లేదా ఎవరైనా కావాలనే చేశారనే దానిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పోలీసులను కోరుతున్నారు.ధ్వంసమైన శిలాఫలకం హుస్నాబాద్ టు కరీంనగర్ ప్రధాన రహదారిపై గల ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై సర్వత్ర చర్చానిశయంగా మారింది.



# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు

**-హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్**

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 17 ( పామిడి రూరల్)

పామిడి మండల పరిధి లో ఉన్న ఎద్దులపల్లి గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలలో ఆవరణంలో హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు,బి.మోహన్ నాయక్ విద్యార్థినులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. బి.మోహన్ నాయక్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా తన అమూల్యమైనసేవలు అందించి, ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచి మహనీయులు, డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి నేడు ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు ఆయనకు ఘన నివాళులు భారతీయులపై ఎన్నో అరచాలను అరికట్టాడని భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రంలభించడంలో ఎనలేని కృషి చేశారని తెలిపారు అలాంటి మహనీయుని వర్ధంథిని జరుపుకోవడవడం అదృష్టం అని విద్యార్థులు, విద్యార్థినులు దేశనాయులను ఆదర్శంగా తీసుకుని గొప్ప వాళ్ళుగా ఎదగాని అక్షాంకించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, చంద్రకళ సావిత్రి మంజుల ధనలక్ష్మి వరలక్ష్మి సలమ్మ భార్గవి బాయి మౌనిక బాయి పాల్లోన్నారు



# సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 17 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం బాగిర్తిపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 15 లక్షలు నిధులు మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి విధులు కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శంభుని రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంతుల దుర్గేష్, మాజీ ఉపసర్పంచ్ సాయి గౌడ్, సైదన్న మహేందర్, రమేష్, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 17 మెదక్ జిల్లా

ఈ నేల 27 న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సర రజతోత్సవ వేడుకలు మెదక్ జిల్లా నుండి భారీగా సన్నాహాలు నిర్విస్తున్న మెదక్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంఎల్ఏ పద్మ దేవేందర్ రెడ్డి, ఈ సందర్భంగా యువజన విభాగం ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ను ఆవిష్కరించిన పద్మ దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పార్టీ తరపున ఏలాంటి పిలుపునిచ్చిన మెదక్ జిల్లా నుండి ముందు వరుసలో ఉండి విజయవంతం చేస్తామని తెలిపారు ఈరోజు వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, శంకర్, సోషల్ మీడియా కన్వీ నర్ రాజకుమార్, టిఆర్ఎస్ కన్వీనర్ ఇమ్మడి నరేష్ పోతరాజు రాజు, తాళ్ళ అజయ్ గౌడ్, కుమార్ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 18కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు శ్రీమతి సోనియా, రాహుల్ గాంధీలపై నేషనల్ హెరాల్డ్ కేసు నమోదు చేసినందుకు నిరసనగా గురువారం చిన్నోడు ఏఐసిసి పిలుపుమేరకు ఈడీ కార్యాలయం ముందు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగింది . ఈ కార్యక్రమానికి బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీనాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు స్థానికులు మూసాపేట చౌరస్తా నుంచి ఈ డి కార్యాలయానికి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని మా అగ్ర నేతలను అణగదొక్కాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. కానీ 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎవరూ ఏమీ చేయలేరన్నారు. ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం వల్ల జరిగేది ఏమి ఉండదన్నారు. వెంటనే రాహుల్ సోనియా పై కేసులు ఎత్తివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## లబ్ధిదారునికి చెక్కు అందచేసిన ప్రణవ్ బాబు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 17:హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితెలా ప్రణవ్ 15 వార్డు లబ్ధిదారుడు పైడాకుల రమేష్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడెం నర్సింగ్ ,ఉప్పు శ్రీనివాస్, ముద్రవేణి వేణుగోపాల్, గొట్టే జమదగ్ని, మంద సాయికుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# భువనగిరివాత్సల్య పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి మండలంలోని అనంతరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వాత్సల్య క్యాంపస్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఫౌండర్ స్వర్గీయ దరిపల్లి అనంతరాములు గారి చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా వాత్సల్య పాలిటెక్నిక్ విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య కళాశాల విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉంటారని వారు ఎంచుకున్న ఇంజనీరింగ్ బ్రాంచ్ లో అన్ని రంగాలలో సుస్థిర స్థానం సంపాదించుకుంటారని ఈ వీడ్కోలు సమావేశం ఉద్దేశించి అన్నారు. డిప్లమా ఇన్ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన తర్వాత డైరెక్ట్ సెకండ్ ఇయర్ లాటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా ఇంజనీరింగ్ సెకండియర్ లో చేరి బీటెక్ కోర్సు పూర్తి చేయవచ్చు అన్నారు. అలాగే డిప్లమా కంప్లీట్ అయిన తర్వాత మంచి ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని చెప్పారు. ప్రతి సంవత్సరము వాత్సల్య కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి క్యాంపస్ సెలక్షన్లలో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆన్ క్యాంపస్ మరియు ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లలో విజేతలుగా ముందుంటున్నారని అన్నారు. విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు వివిధ టెక్నికల్ సింపోసీయం లలో పాల్గొనాలని మరియు అలాగే రీసెర్చ్ రంగం వైపు అడుగులు వేయాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది కానీ వాత్సల్య కళాశాల విద్యార్థులలో అన్ని రకాల టాలెంట్లు, సృజనాత్మకత



కలిగి ఉన్నారని వాటిని ఇంకా మెరుగు పరుచుకోవాలని అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆహుతులను అలరించాయి.వాత్సల్య ఇన్స్టి ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాలేజీ విద్య పూర్తి అయిన వెంటనే ఉద్యోగాల కల్పనకు ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ



కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సంతోషం ఫిలిం మ్యాగజైన్ ఎడిటర్ 'వైరల్ స్టార్ ' సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటిస్తున్న "వీరాభిమాని" సినిమా రచయిత మరియు దర్శకులు దోమకొండ రాంబాబు, ఎడిటింగ్ %ఒ% గ్రాఫిక్ వర్క్స్ వంశీ పెళ్లూరి వాత్సల్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల సమక్షంలో వీరాభిమాని సినిమా పోస్టర్ ని వాత్సల్య కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మరియు ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి వి రెడ్డి, ఎకాడమిక్ ఇంచార్జ్ గొల్లపెల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రామాంజనేయులు, నరేందర్ రెడ్డి, వెంకటేష్, శృతి, నర్మదా, నాగ మల్లేష్, కరుణాకర్, భవాని, మనీషా, పరమేశ్వరి, రేఖ, ప్రగతి నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాలకృష్ణ, శంకర్, స్వాపిక, కావ్య, కల్పన, వీరాభిమాని ఫిలిం డైరెక్టర్ దోమకొండ రాంబాబు, ఎడిటింగ్ %ఒ% జిఎం గ్రాఫిక్ వర్క్స్ వంశీ పెళ్లూరి మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయోత్సవం చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**





యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.17)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఫేమస్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రపంచంలోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పిలుపునిచ్చిన సందర్భంగా బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో మండలంలోని ప్రతి గ్రామంలో నుండి ప్రతి ఒక్కరిని కలిసి బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు ఆహ్వానించాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.అనంతరం బిఆర్ఎస్ నాయకులతో కలిసి రజతోత్సవ సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,మాజీ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి,చెంగల్ వెంకట కిషన్ రావు,ఆకుల ప్రభాకర్,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,మాజీ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మైనార్టీ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్,బీబీనగర్ మండలం లోని మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు,యూత్ నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నందికొండలో హృదయవిదారక ఘటన

### వీధికుక్కల దాడితో రెండేళ్లుగా కోమాలో ఉన్న చిన్నారి.. సహాయం కోసం ఎదురుచూస్తున్న తల్లి



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 17, నాగార్జునసాగర్.

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్, నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న సిద్వంతి అనే మహిళ భర్త రెండున్నర ఏళ్ల కింద మరణించాడు, అప్పటినుండి ఇద్దరు కుమార్తెలతో పుట్టింట్లోనే ఉంటుంది రెండేళ్ల కిందట చిన్న కుమార్తె హారిక ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేయడంతో, నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఆసుపత్రిలో చికిత్స చేయించారురెండో డోసు కుక్కకాటు టీకా వేసిన అనంతరం హారిక వారం రోజుల పాటు జ్వరంతో బాధ పడింది. జ్వరంతో ఉన్నప్పుడే మూడో డోసు టీకా ఇచ్చారు. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో హారికను హైదరాబాద్ ఫీవర్ హాస్పిటల్కు రిఫర్ చేశారు హైదరాబాద్ ఫీవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నప్పుడే హారిక కాళ్లు చేతులు స్పర్శ లేకుండా మారాయి. దీంతో నిలోఫర్ ఆసుపత్రికి తరలించగా హారిక పూర్తిగా కోమాలోకి వెళ్లింది ఒకటిన్నర ఏళ్ల నుండి నల్గొండ, హైదరాబాద్లో పలు ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఫలితం లేదని హారిక తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుందినా కూతురు ఉలుకు పలుకు లేకుండా పడి ఉందని, అమ్మా అని కూడా పిలవట్లేదని, ప్రభుత్వం స్పందించి వైద్యానికి సహకరిస్తే రుణపడి ఉంటానని హారిక తల్లి సిద్వంతి వేడుకుంటుంది



## బిజెపి జిల్లా అధ్యక్షతన సంఘటన సంరచనా

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి బి

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకుల సంఘటన సంరచనా స్థానిక జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో సంఘటన సంరచనా నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సంస్థ గత జిల్లా ఎన్నికల అధికారి బిజెపి రాష్ట్ర కార్యదర్శి మొగ జయ సంస్థాగత విషయాలపై చర్చించడం జరిగింది సంస్థగతంగా 4 మున్సిపాలిటీలో 7 మండల అధ్యక్షత మరియు కమిటీ లకు గాను 12 మండలాల్లో జిల్లా ఉంటుంది ఇందులో 11 మంది అధ్యక్షులను గతంలోని ప్రకటించడం జరిగింది మిగిలిన 5 మండల అధ్యక్షులు అతి త్వరలో ప్రకటించడం జరుగుతుందిలి అదేవిధంగా సంస్థగతంగా ప్రతి మండల కమిటీ 12 మంది జిల్లా పదాధికారులతో మొత్తం 45 మంది సభ్యులతో మొత్తం కమిటీ ఉండాలని కమిటీ నియామక ప్రక్రియ ఉండాలని అన్నారుఈ కార్యక్రమం లో జిల్లా ఎన్నిక సహా అధికారులు శ్రీనివాస్ రెడ్డి, చిక్క కృష్ణ, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేష్ పాశం భాస్కర్ పోతంశెట్టి రవీందర్, పడాల శ్రీనివాస్, %జఅ% రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి చందా మహేందర్ గుప్తా,%ఖ%.అచ్చయ్య పట్నం శ్రీనివాస్,జన్నంపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి, యాదిరెడ్డి,రచ్చ శ్రీనివాస్, కిషన్ నాయక్, డి ఎల్ ఎన్ గౌడ్, పట్నం కపిల్ పాల్గొన్నారు.



## భీమ్ యాత్ర కు విజయవంతం కావడానికి సహకరించిన ఇలియాస్ మహమ్మద్ గారికి ధన్యవాదాలు తెలిపిన ఉత్సవ కమిటీ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి పట్టణం లోని స్థానిక హౌసింగ్ బోర్డు కలని కి చెందిన ఎండీ ఇల్యాస్ మహమ్మద్ గారికి జై భీమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన ధన్యవాదాలు తెలిపిన సందర్భంగా వారు మాట్లాడు తు %ఎతీ% అంబేద్కర్ గారి ర్యాలీ ఎల్లపుడు తన వంతు సహాయం అందిస్తూ ఉంటా అని జై భీమ్ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమం లో ఈరపాక నర్సింహా. సిర్పంగా శివ లింగం. ఇటుకల దేవేందర్. .అందె సాయి. భాస్కర్ నాయక్, బట్టు సందీప్ తదితరులు పాల్గున్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.17)

జనసముద్రం న్యూస్ వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఎస్ ఆర్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అధినేత పుప్పాల తేజ శ్రీకాంత్ ల పుత్రికలు చిరంజీవులు ద్వితా శ్రీ,నిషికా శ్రీ మొదటి జన్మదిన వేడుకలకు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో గురువారం రోజున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిన్నారులను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ,ఆలేరు నియోజకవర్గ వివిధ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.